

# మెలకువ

పి. సత్యవతి

కథలు

# మెలకువ

(కథలు)

పి. సత్యవతి

నవోదయ పబ్లిషర్స్

కారల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ - 2

# MELAKUVA

*Kathalu*

P. Sathyavathi
*B3, Gehna Apts*
*Gogineni Street*
*Marutinagar, Vijayawada*
Cell : 98481 42742

*Published by :*
Navodaya Publishers
Karl Marx Road
Vijayawada - 520 002
Phone : (0866) 2573500
email : vjw_booklink@yahoo.co.in

January 2012

*Cover Design :*
A.Giridhar
Cell : 97042 44344

*DTP & Printing :*
**Sri Sri Printers**
Vijayawada - 520 002
Phone : 9490634849

*Price :* Rs. 60/-
$. 6

# కానుక

జీవితం ఒక అనుదిన చర్యగా, స్వయంచలితంగా మారబోయే ప్రమాదఘంటికలు మోగబోయినప్పుడు చప్పున వాటిని సృజనతో ఆపాలి. సాహిత్యవనంలో చొరబడాలి. అక్కడి ఫలపుష్పాలను ఆస్వాదించి ఆఘ్రాణించాలి. తరుచ్ఛాయలలో సేదతీరాలి. సీతాకోకచిలకలను దర్శించాలి. మిత్ర కరస్పర్శకోసం వెతుక్కోవాలి. ఇదేం నేను చెప్పే కొత్త విషయం అని నేను అనుకోడంలేదు. అలా నేను మిత్ర కరస్పర్శ కోసం వెతుక్కోగా వాళ్ళు కరస్పర్శతో పాటు నాకిచ్చిన అపురూప కానుక ఈ కథా సంకలనం. వాళ్ళకి చప్పగా 'కృతజ్ఞతలు' అనే ఒక్క మాట వాడేసి, ఇచ్చిన కానుక పుచ్చుకు చక్కా పోయేంత పని చెయ్యను కాబట్టి ఆ పదం వాడను.

ఆత్మీయతా పన్నీటి పరిమళంతో తడిపి ముద్దచేసిన శివారెడ్డిగారు, నా పుస్తకం నవోదయ ప్రచురణ అని నేను సంతోషంతో తలమునకలౌతూంటే ప్రచురించడమే కాక ఇందులో ఒక్క ముద్రా రాక్షసుడు కూడా చొరపడకుండా జాగ్రత్త తీసుకున్న రామమోహనరావు గారు, పుస్తకాన్ని తమ మనసులతో తీర్చిదిద్దిన విశ్వేశ్వరరావు, ప్రమీల... ఇంతమంది మంచి మిత్రులుండగా నాకేమిటి తక్కువ? అని సంతోషంతో చెమ్మగిల్లిన నయనాలతో...

ఈ మిత్రుల వెనక ఇంకా కొంతమంది మిత్రులు లేకపోతే ఈ సంకలనం ఇంత అందంగా ఎలా వస్తుంది? శ్రీనివాసరెడ్డిగారు, గిరిధర్ గారు, శ్రీదేవి... వీళ్ళందరికీ కృతజ్ఞత చాలా చిన్నమాట.

అసలు ఆంధ్రజ్యోతి ఆదివారం సంచిక, పాలపిట్ట, భూమిక, చినుకు, అరుణతార, స్త్రీ సంఘటన ఈ కథల్ని ప్రచురించిన తరువాతే కదా పుస్తకంలోకి ఎక్కాయి. అలాగే మా విజయవాడ ఆకాశవాణి ఇందులో చాలా కథల్ని పత్రికలలో ప్రచురించకముందే ప్రసారం చేసింది. వీరందరి నుంచీ పొందిన గౌరవానికి....

**– సత్యవతి**

# ఇదీ వరుస


| | | |
|---|---|---|
| అద్దంలోకి | కె. శివారెడ్డి | 5 |
| భాగం | | 13 |
| భారవాహిక | | 21 |
| కాడి | | 29 |
| ఆవిడ | | 41 |
| ఒక రాణీ – ఒక రాజా | | 48 |
| ఆత్మలు వాలిన చెట్టు | | 55 |
| నేనొస్తున్నాను... | | 65 |
| నాన్న | | 72 |
| అమ్మకేం తీసుకెళ్ళాలి? | | 80 |
| మూడేళ్ళ ముచ్చట | | 86 |
| మెలకువ | | 96 |
| పేపర్ వెయిట్ | | 106 |
| రత్నపాప | | 112 |
| చీమరాజాగారి కోట సంరక్షణ | | 118 |

# అద్దంలోకి...

ముందుమాట దేవుడెరుగు...

ఇంత మంచి కథలు చదవటానికి (పుస్తకం రాకముందే) అవకాశమిచ్చిన సత్యవతిగారికి ఎంత ఋణపడి వున్నాను. ఫ్రెష్ అయిపోయాను.... కొత్త గాలేదో వీచినట్లు, కొత్త వెలుగేదో నామీద ప్రసరించినట్లు.... ఎంత హాయిగా వుంది... తలుచుకుంటే అద్భుతంగా వుంది. కొంచెం అసూయగా కూడా వుంది. ఇంత మంచి కథలు ఎలా వ్రాస్తారు? ఈ చేతికేమన్నా సువర్ణస్పర్శ తగిలిందా? లోహాన్ని బంగారం చేసే విద్య ఈమెకు తెలుసు. లోకాన్ని యింత హాయిగా, యింత లోతుగా చూసే వరం పొందింది.

యిన్నేళ్ళు తపస్సు చేసీ చేసీ -

ఎక్కడా పిసరంత నిరాశ గానీ, నిస్పృహగానీ లేదు. స్వచ్ఛస్ఫటికంగా, అద్భుతమైన పారదర్శకంగా - ఎంత మెటాలిక్‌గా - ఎంత బలంగా, ఈ కథలన్నింటిలో ఆమె కలగలిసిపోయి అంతటా అల్లుకుని; ఒక సౌందర్యాన్నీ, లావణ్యాన్నీ పొందింది.

చాలా మంది కథలు వ్రాస్తారు - బండగా - మొద్దుగా - మొరటుగా! ఆఫ్రికన్ కథలు చదివారా? లావణ్యంగా వుండడమంటే బలహీనంగా పాలిపోయి వుండడమని కాదు. బలిష్ఠంగానూ, స్థిర చిత్తంతోనూ, స్థిమితంగానూ ఉండడమే.

ఒక్కొక్క కథ ఒక మనిషనుకుంటే - ఆ లక్షణాలేవీ లేకుండా ఆ కథ నన్నెలా ఆకర్షిస్తుంది? ఆనందపరుస్తుంది? వశం చేసుకుంటుంది? మనల్నందులో ముంచే శక్తేదో కథకుండాలి....వ్యాసంలా కాకుండా సజీవమై మనచుట్టూ అల్లుకుపోయి - మనపై ఒక కొత్త చైతన్యపు జల్లులేవో కురవాలి. మనకు తెలియకుండా మనం మేలుకోవాలి. కథ చదివిన తరువాత, కథంటే ఇట్లుండాలి. ఇంత పకడ్బందీగా - ఇంత వెలుతురుదారిలోకి మనం ప్రవేశించి, ఒక కొత్త ఎరుకతో బయటికి రావాలి.

ఒక సిద్ధాంతాన్ని, తాత్విక చింతనని, అర్థం చేసుకునే క్రమంలోనే జీవితం అర్థం కావాలి. జీవితం, దాని సంక్లిష్ట రూపాలు అర్థమయ్యే క్రమంలో కథలు వ్రాయాలి... మనకంటే కాస్త ముందు నడుస్తున్న ఆ అమ్మాయి చెయ్యి పట్టుకుని మనం నడవాలి.

చానాళ్ళనుంచీ, చాలా సంవత్సరాలనుంచి కథలు చదువుతున్నా - అన్ని రకాల

తాత్విక నేపథ్యాలనుంచీ వచ్చే కథలు... చాలా తక్కువమంది కథకులు నన్నిలా పరవశింపచేసి కొత్త రక్తం ప్రవహింపచేసి, దారుఢ్యాన్ని ప్రసాదించారు.

జాక్‌లండన్ చదివినప్పుడు పరవశించాను, గోర్కీని చదివి తలకిందులయ్యాను, Marquez చదివి అబ్బురపడ్డాను.

అందరూ బతికే బతుకు అదే... అందరూ చూసే ప్రపంచమూ అదే. కొంతమంది మాత్రమే తమ రసవిద్యతో దాన్ని పునఃసృష్టిస్తారు, నిర్మిస్తారు. పొరలు వలిచి కొత్త లోతుల్ని చూయిస్తారు. అంతర్లీనంగా ఒక తర్కం –ఒక గతితర్కం నడుస్తుంది. స్వభావాలు, మూలాలు, రూపాలు అందిస్తారు.

చదువుకోవటం వేరు, సిద్ధాంతం చదువుకోవటం వేరు. దాన్ని అన్వయించుకోటం వేరు. అర్థం చేసుకుని, చుట్టూ విస్తరించిన జీవితానికి, మనుషుల ప్రవర్తనలకూ అన్వయించి, అనువర్తించి, కళగా మలిచే శక్తి బహు కొద్దిమంది మాత్రమే అందిపుచ్చుకోగలరు. అందిపుచ్చుకున్న ఆ కొద్దిమందిలో సత్యవతిగారు ఒకరు.

ఎప్పటి 'ఇల్లలకగానే' కథ! – ఎక్కడ 'పెళ్ళి ప్రయాణం' కథ, ఎక్కడి 'మెలకువ' కథలు.

ఆమెవరో నాకు తెలియనప్పటినించీ ఆమె కథలు చదువుతున్నాను. ఎవరబ్బా ఈమె ఇంత మెలకువతో, ఇంత నైపుణ్యంతో కథలు వ్రాస్తున్నారు. Here is a Wonderful Telugu Story. అనుకునేవాణ్ణి.

ఒక ముప్పై, ముప్పై అయిదేళ్ళ కిందట – కేశవరెడ్డి – 'భగవానువాచ', 'రోడ్డు' కథలు 'భారతి'లో చదివి అలానే భావించాను. అలానే ఊహించాను. ఒక అనంతశక్తిని ప్యాక్ చేసి కథ చెప్పటం... చెప్పటమే.... రాయటం కాదు.... రాసినా చెప్పే పద్ధతి వుంది. 'ఎల్లబోసుకోవటం, వ్యక్తీకరించటం, తన వెతలా, ఇతరుల వెతలా, అన్నీ వెతికీ, అన్నీ కతికీ ఒక గొప్ప కథ చదివి disturb అయిపోతా. యిదెలా సాధ్యమయింది వీళ్ళకి. ఎక్కడ నేర్చుకున్నారు, మనుషుల్ని ఇంత ప్రేమించి, పరిశీలించి బొమ్మకట్టడం వీళ్ళకెలా సాధ్యమయింది. ఈ బాలెన్స్, ఈ సంయమనం, ఎంత సాధననుంచీ, ఎంత అధ్యయనం నుంచి, ఎంత ఆలోచన నుంచి, ఎంత దుఃఖం నుంచి పొందారు. హాయిగా కథలు – కథలుగా మనకందించారు.

నాలుగు దశాబ్దాల ప్రపంచం, భారతదేశం, ఆంధ్రరాష్ట్రం, వీటి బహిరంతర ప్రపంచాలు, ఘర్షణలు, సంక్షోభం, సంక్లిష్టతలు ఎంత సునిశితంగా పరిశీలించారు. ఈ మార్పుల్ని కథల్లో ఎలా పొదిగారు, ఉంగరంలో ఒక వజ్రాన్ని పొదిగినట్టు..

సత్యవతిగారు అంతకు ముందు మూడు కథా సంపుటాలు ప్రచురించారు.

1989లో "సత్యవతి కథలు", 1992లో 'ఇల్లలకగానే' 2003లో 'మంత్రనగరి' ఇప్పుడీ 'మెలకువ'.

నవలలూ వ్రాశారు. కానీ, ఎమెస్కో వారు ప్రచురించిన 'గొడుగు' తప్ప తతిమా వాటిని ఆమె లెక్కలోకి తీసుకోలేదు. 'రాగం భూపాలం' పేరుతో పశ్చిమ స్త్రీ వాదులపై భూమిక పత్రికలో వరుసగా వ్యాసాలు వ్రాసి, ఒక సంకలనం ప్రచురించారు. స్వాతంత్ర్యానంతర తొలి కథా రచయిత్రులపై వ్యాసాలు వ్రాశారు.

ఆమె ఆంగ్లోపన్యాసకులుగా చేసి రిటైరయ్యారు. సుదీర్ఘమయిన జీవితం వుంది. సాహిత్య జీవితం వుంది. లోతుగా అధ్యయనం చేయటం వుంది. అటు సిద్ధాంతాధ్యయనమే కాక, సాహిత్యాన్ని, భారతీయ, ప్రపంచ సాహిత్యాన్ని లోతుగానే చదివారు. ఒక సృజనకారుని లోతైన అధ్యయనానికి దాఖలాలు ఎక్కడ దొరుకుతాయంటే, ఆమె రచనల్లోనే – గిడసబారిపోకుండా గడ్డకట్టిపోకుండా, జడప్రాయ యాంత్రిక రచనా విధానాన్నుంచీ నిన్ను రక్షించేది అధ్యయన, అన్వయాలే. ఒక మహత్తరమైన సాహిత్య రచన – అది నవల కావచ్చు, కవిత్వం కావచ్చు – నీ జీవితానికి అన్వయించుకుంటూ చదివితే – అది నీ ఆలోచనా విధానాన్ని, సృజనశక్తినీ విశాలం చేస్తుంది. Multi Dimensional చేస్తుంది. ఒక గాడిలో యిరుక్కుపోకుండా విస్తరించడమెలాగో – జీవనానుభవ లోతుల్లోకి ఎలా వెళ్ళాలో అది నేర్పుతుంది. జీవితాన్ని దాని అన్ని పార్శ్వాలలోనూ – దాని సర్వ అంశాలతోనూ, సర్వ కోణాల్లోనూ ఎలా పట్టుకోవాలో, కళామయం చెయ్యాలో నేర్పుతుంది. వీటన్నింటినీ సత్యవతిగారు చాలా అనాయాసంగా పట్టుకున్నారన్నంతగా చదివారని ఆమె కథలు చెబుతాయి. తొందరపాటు లేకుండా, తన ప్రాపంచిక దృక్పథాన్నుండి జీవితాన్ని – చుట్టూ వున్న అన్ని రకాల మనుషుల్ని, వారి అనుభవాల్ని విశ్లేషించుకుంటూ, వాస్తవాన్ని జీవిత వాస్తవాన్ని – అసలు సత్యాన్ని, రూపాన్ని, చెప్పటంలో కళామూలాలు దెబ్బతినకుండా కథలు వ్రాయటంలో సత్యవతిగారు విజయం సాధించారు. రచయిత ఎదిగే క్రమంలో తొందరపాటులేకుండా ఆబగా మింగడం కాకుండా – నెమ్మదిగా కదులుతూ, నెమరు వేసుకుంటూ, ఒక పాత్ర ద్వారా, ఒక జీవితం ద్వారా మొత్తం సమాజాన్ని దాని పోకడలను, విడమర్చటం, విశ్లేషించటం – 'ఒహో ఈమె చెప్పింది కరక్టే! నిజమే – ఇంతకు ముందు నాకు తట్టలేదు' అని పాఠకుడికి అన్పించేటట్టు రచన చెయ్యటం గొప్ప కష్టం. దానికి ఒక మగ్నత, కళోన్మీలనం అవసరం. సత్యవతిగారు ఆ లోతుల్లోకి వెళ్ళారని ఆమె కథలు చెబుతాయి.

ఎక్కడా Branded Villains వుండరు. ఇబ్సన్, షా నాటకాల్లో లాగా సమాజమే – దుష్ట వ్యవస్థే ఆ పాత్ర పోషిస్తుంది. మనుషులు – వారున్న సిట్యుయేషన్ లో నుంచీ,

సమయ సందర్భాలనుంచీ అలా ప్రవర్తిస్తారు. ఎదురుతిరిగి – ఆ సందర్భాన్ని లొంగతీసుకున్న వాళ్ళూ ఉంటారు. బలహీనంగా లొంగిపోయిన వాళ్ళూ వుంటారు.

సత్యవతిగారి పాత్రలు, ముఖ్యంగా ప్రధాన పాత్రలు చాలా బలమైనవి. మానసిక దారుఢ్యం కలిగినవి. సందర్భానుసారంగా నిర్ణయాలు తీసుకోగలిగినవి. ఉదా:– 'భారవాహిక' కథలో 'దుర్గ' పాత్ర చూడండి. కథ అయిపోయేసరికి పాఠకులు దుర్గని సమర్థించాల్సిందే. ఆమెని అడ్మైర్ చెయ్యాల్సిందే! ఒక అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్ భార్య దుర్గ. అతను అపార్టుమెంటు వాళ్ళకి బట్టలు ఇస్త్రీ చేస్తాడు. వాచ్‌మన్ పనీ చేస్తాడు. అయితే అతను సాయంత్రానికి మందుకొట్టాల్సిందే. దుర్గే సర్వస్వం. వేయి చేతుల్తోనూ, వేయినోళ్ళతోనూ, నిర్వహిస్తూ వస్తుంది. వాచ్‌మన్ కుటుంబం ఎక్కడుంటుంది. మెట్లకిందే... ఒక మంచం కూడా పట్టని రూమ్‌లో... ఎన్ని అపార్టు మెంట్స్‌లో మనం చూడలేదు. బాగా డబ్బున్నవాడో, పెద్ద హెూదాలో వుండి రిటైర్ అయిన వాడో – సురేంద్రనాథ చటర్జీ లాంటి వాడు – ఆ కాంప్లెక్సంతా తనదే అయినట్లు పెత్తనం చెలాయించడమూ సహజమే. అటువంటి వాళ్ళకి దుర్గ లాంటి వాళ్ళు ఎదురవడం తక్కువే. ఏ దిక్కూ లేక తన దగ్గర కొచ్చిన మామగార్ని చటర్జీ ఇక్కడుండడానికి వీల్లేదు పొమ్మంటాడు. అదుగో అక్కడే దుర్గ ప్రశ్నిస్తుంది. "అసలు ఆ మడిసి ఎల్లిపొమ్మంటే ఎల్లిపోడమేనా?' ఆయన కిష్టలో దూకమంటే దూకేస్తావా?" అని నిజంగానే కిష్టలో దూకడానికి పోబోయిన మామని వెనక్కి గుంజుకొస్తుంది. కొడుకు ఉండమని చెప్పడు. ముసలాయన, ముందు దుర్గే వెళ్లగొడుతుందనుకుంటాడు. కానీ దుర్గలోనించీ తల్లిలాంటి స్త్రీ బయటికొస్తుంది. 'మనిషంటే ఇట్టుండాల దుర్గలాగా' అనిపిస్తుంది. కథ చదివిన తరువాత దుర్గని మర్చిపోగలమా?

'కాడి' కథలో మరో దుర్గ ప్రధాన పాత్ర. ఆమెకు ముగ్గురు కూతుళ్ళు, భర్త టీబీతో మరణించాడు. ఆమె భార్య పోయిన వెంకటేశ్వర్రావుకి వంట చేసిపెట్టి నెలకి పదిహేనువందలు సంపాదిస్తుంది. చిన్న కూతురు 'స్వర్ణ'ను అయినవాళ్ళకే ఇచ్చి చేస్తే – మూడునెలలకే తన్ని తరిమేశాడు అల్లుడు. అప్పుడామె కూతుర్ని "వాడొచ్చినా పోవద్దు" అని చెప్పి పనిలోకి పోతుంది. రాత్రయేపాటికి అల్లుడొచ్చాడు. వాళ్ళ సంభాషణ.

"దాన్ని తీసుకుపోదామనొచ్చా! తేపా అలిగివస్తే నేనొచ్చి తీసుకుపోను. ఈ పాలికి వచ్చా" అన్నాడు అల్లుడు.

"వద్దులే! ఈ పాలికి కూడా తీసుకుపోవద్దు, ఈడనే వుండనియ్" దుర్గ.

"అదేంది! పెద్దదానివి, సద్దిచెప్పడం పోయి ఇట్టా మాట్టాడతావ్"

"నేనింతే"

"దాన్ని పిలువు. నే మాట్లాడతా."

"అది నీతో రాదు"

"ఇప్పుడు రాకపోతే ఎప్పటికీ రావద్దు."

"రాదులే నువ్వు పో" దుర్గ.

దుర్గకి తెలుసు ఇక స్వర్ణ వాడికాడికి పోదని. అందుకు వాళ్ళతో తగాదాపడ్డానికి తను సిద్ధంగా వుండాలి. ఈ లోగా అమ్మాజీ పురిటికి వస్తుంది. మళ్ళీ తనూ స్వర్ణా కాడి భుజానికెత్తుకోవాలి" అనుకుంటుంది దుర్గ. కథ ముగుస్తుంది.

'భారవాహిక' దుర్గ కానీ, 'కాడి'లో దుర్గ కానీ, మధ్య తరగతి స్త్రీలు కారు. కింది తరగతికి, రెక్కల కష్టం మీద బ్రతికే తరగతికి చెందిన స్త్రీలు. శ్రమ ఇచ్చే ధైర్యం, తెగువ, చైతన్యం, లోకజ్ఞత పుష్కలంగా వున్న స్త్రీలు. యుద్ధానికి సిద్ధంగా వున్న స్త్రీలు.... దేన్నైనా ఎదుర్కోడానికి సిద్ధంగా వున్న స్త్రీలు. సాధారణంగా నేటి భారత సమాజంలో మధ్యతరగతి, పై వర్గాల స్త్రీలలో లోపిస్తున్నదేమిటో చూయించే పాత్రలు. 'భాగం'లో శారద కానీ, 'ఆవిడ'లో ఆవిడ, రోష్నీ, 'నాన్న'లో వసంత, 'అమ్మకేం తీసుకెళ్ళాలి'లో నందిని, 'పేపర్ వెయిట్'లో మహిత, మధ్యతరగతి స్త్రీలు. మధ్య తరగతిలో వుండే అన్ని గుణాలకీ వాళ్లు ప్రతినిధులు. ఆ సంక్లిష్టతలోనించీ, సంశయాలనుంచీ బయటపడి, కొత్త పొద్దును చూడడానికి సిద్ధమైన వాళ్ళు. 'పేపర్ వెయిట్'లో సూర్యుడు మళ్ళీ వర్కింగ్‌క్లాస్‌కి చెందిన పిల్ల. రెక్కల కష్టం మీద బ్రతికే వాళ్ళలో వుండే తెగువ, ధైర్యం, అపూర్వంగా వుంటుంది. శ్రమ యిచ్చే శక్తి, గౌరవం, ధైర్యం సంఘాన్ని ధైర్యంగా ఎదుర్కునే లక్షణాలు పుష్కలంగా వుంటాయి. 'రత్న పాప కథ'లో రత్నను చూడండి. వాళ్ళమ్మను చూడండి.

విస్తృతంగా చదువుకున్న – సత్యవతిగారు ప్రధానంగా స్త్రీవాద తాత్వికత నుంచీ ఏర్పడిన దృక్కోణంతో రచనలు చేశారని ఒకమాట అనొచ్చు. ఇది నిజమైనా – కానీ మేకుకి కొట్టినట్టు దానిచుట్టూ తిరిగేవి కాకుండా – చాలా విస్తృతంగా జీవితాన్ని, జీవన ఘర్షణల్నీ – తద్వారా తలెత్తుతున్న సందర్భాల్నీ, జీవన సన్నివేశాన్ని కథలు చెయ్యడానికి వెనుకాడలేదు. తనకొక తాత్విక మూలం వున్నా తను రాస్తున్నది కథ అని, అదొక కళ అని, తను ఎన్నడూ మర్చిపోలేదు. తనకు తెలిసిన జీవితం నుంచీ ఘటనల్నీ, పాత్రల్ని ఎన్నుకుని, వాటి మనస్తత్వాలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకుని బొమ్మ కట్టారు. 'ఆవిడ'లో ఆవిడని మరచిపోవటం కష్టం. 'నాన్న', 'ఆవిడ' లాంటి కథలు వ్రాయడం బహుకష్టం. కత్తిమీద సాములాంటిది... సమాజం అంగీకరించని ఒక అంశాన్ని – ఆ ఘటన లోతుల్లోకెళ్ళి వితర్కించి కథ నిర్మించినపుడు, ఇది కూడా నిజమే, ఇట్లా వుండటంలో తప్పేమిటి అని అన్పించేలా కథ వ్రాయటం – జాగ్రత్తగా డీల్ చేయకపోతే వికృతంగా తయారయ్యే ప్రమాదాన్నుంచి కథని కాపాడేది రచయిత్రి చైతన్యం. పాత్రల పట్ల ప్రేమ, పాత్రల మానసిక

ప్రపంచంపట్ల అవగాహన, ఎవర్నయినా ఆ సందర్భం నుంచి ఆ సిట్యుయేషన్ నుంచి విడదీసి చూడలేం. పాత్రలన్నీ డైనమిక్ పాత్రలు. 'నాన్న' కథ వ్రాయడం సులభమైన విషయమేమీ కాదు. నాన్న పాత్ర చేసింది తప్పా? ఒప్పా? రామ్మోహనరావు వసంత వాళ్ళమ్మ మహాలక్ష్మిని వదిలేసి లలితను చేసుకుని ఇన్నాళ్ల తరవాత వాళ్ళని చూడ్డానికి రావడం. కథ చివరలో ఆయన ముగింపు వాక్యాలు...తప్పా ఒప్పా అని కాకుండా ఒక సిట్యుయేషన్‌లో, ఒకానొక క్లిష్ట సందర్భంలో మనుషులెలా ప్రవర్తిస్తారు. వారి వేదన ఎంత? అవన్నీ పాఠకులు లీనమై వితర్కించుకునే అవకాశమిచ్చిన కథ... చాలా అద్భుథమైన కథ. కథల్ని, గొప్ప కథల్ని మళ్ళీ తిరిగి చెప్పుకోవడమంత రోత పని మరొకటి లేదు. డిసెక్షన్ అందాన్ని చంపుతుంది. ఒక Totality నుంచి ఒక Integrity నుంచి కథ ఆత్మ రూపం ఆవిర్భవిస్తే కథలోపలికెళ్ళి ఆనందించి, గడ్డం కింద చెయ్యి పెట్టుకుని అలా ఆలోచనలో నిమగ్నమైపోవడం గొప్పగా వుంటుంది.

ఈ కథా సంపుటికి 'మెలకువ' అని పేరు పెట్టడానికి –ఆ పేరున్న కథే ఒక కారణమయితే సత్యవతి గారు ఆశించింది పాఠకులలోని మెలకువ గురించే. 'మెలకువ' కథలో కథ చెప్పే 'ఈశ్వర్' కథ చివరికి ఒక మెలకువలోకి వస్తాడు. అంతకు ముందులేని ఒక మెలకువ, ఒక చైతన్యం, ఒక వెలుగు అతనిలో ఉదయిస్తుందన్నమాట. మనవరాలు 'కావ్య'కి తోడుగా వుండటానికి వచ్చిన వెంకటరామయ్యగారు – ఒక రకంగా చైతన్య జీవి. అతనెక్కడ వున్నా వెలుగును ప్రసరించే వాడిలా కనపడతాడు. అంతా మునిగిపోయినట్టు, చుట్టూ అంధకారమే వున్నట్టు, దేనిపట్లా ఆసక్తి లేని ఈశ్వర్ చిన్న స్ట్రోక్ రావడంతో ఆస్పత్రిలో చేరినప్పుడు, ఆయన చూపిన కన్సర్న్, అంతకు ముందు నవ్వటమే మర్చిపోయిన సుబ్బారావు గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు ఉచితంగా లెక్కలు చెప్పటం మొదలుపెట్టాక జబ్బుచేసి నయమయినవాడిలా కనిపిస్తాడు. ఆ పిల్లలు ఇంగ్లీషులోనూ వెనుకబడ్డారని ఈశ్వర్ భార్య సుశీల ఇంగ్లీషు చెబుతుందేమో అడుగుదామని అనుకుంటున్నానని సుబ్బారావు అంటే "సుశీలకి ఇంగ్లీషేం వచ్చు నేనే చెబుతాను" అంటాడు గబిక్కిన ఈశ్వర్. సుశీల, ఆమె సంగీతం పాఠాలు, వెంకటరామయ్యగారు, ఇలా ఒక అద్భుతమయిన వాతావరణం నుంచి వచ్చిన వెలుగు ప్రసరించగానే ఈశ్వర్ మేలుకుంటాడు. తనూ ఆ యాక్టివిటీలో ఇన్వాల్వ్ అవటానికి సిద్ధపడతాడు. అది 'మెలకువ'.

ఈ సంపుటిలోని అన్ని కథల్లోను అంతర్లీనంగా వున్న 'మెలకువ'ను మనం చూడవచ్చు.

ఇతర అంశాలపైన వ్రాసిన కథలూ ఉన్నాయి. 'ఒక రాణీ –ఒక రాజా' కథలో ప్రేమతో మనల్ని మనం ఇంకొకళ్ళమీద ఎలా రుద్దుతామో చెప్పే కథ. 'ఆత్మలు వాలిన

చెట్టు' ఆత్మహత్యల మీద కథ. చావు పరిష్కారం కాదు అని చెప్పే కథ. 'అట్లా అనొద్దు, మన చెట్లన్నీ మనం ఉంచుకోవాలి. వాటిమీద పక్షులే వాలాలి, ఆత్మలు కాదు. ఆ రోజు కోసం చూద్దాం' అనే వాక్యంతో ముగుస్తుంది.

"నేనొస్తున్నాను" అనే కథ స్నేహాలు, అభిరుచులు, జ్ఞాపకాలు, ఆశయాలు, సరదాలు, నైపుణ్యాలు మనకు మాత్రమే సంబంధించిన అన్ని విశేషాలు వదిలేసి యాంత్రికంగా బతకటాన్ని గురించి వ్రాసిన కవిత లాంటి కథ. 'అవసరానికి మించిన అర్భాటాలన్ని గిరాటేసి, మళ్ళీ సంతృప్తికరమైన ఒక సుందర జీవితానికి నాంది పలకటానికి వ్రాసిన కథ.

పోతన గారిలా ప్రతి పాత్రలోనూ, దాని వెనుకా సత్యవతిగారు లేరు. కథ చదివేటప్పుడూ, చదివిన తర్వాతా, కథలో పాత్రలే గుర్తొస్తాయి తప్ప సత్యవతిగారు రారు. పాత్రలు యధేచ్ఛగా ఎదుగుతాయి, సంచరిస్తాయి, ఆలోచిస్తాయి, కలలుగంటాయి. మరి సత్యవతిగారు ఎక్కడున్నారంటే కథలన్నింటిలో, ప్రతి పుస్తకం వెనకా వున్న ఒక పర్స్పెక్టివ్‌లో వుంటారు... Perception లో వుంటారు. కథకీ, పాత్రలకీ అడ్డం రారు. పాత్రల్ని తీసుకొచ్చి వేదిక మీద అలా వదిలి వెళ్ళిపోతారు. అవి చర్చిస్తాయి, సంచరిస్తాయి, ఆలోచిస్తాయి, ఆరాటపడతాయి, దుఃఖపడతాయి, స్వప్నిస్తాయి... అవి ఎదిగే క్రమంలో వాటితో పాటు మనం ఎదుగుతాం. వాటిల్లో లీనమైపోతాం.

సుప్రసిద్ధులైన కథకులు సత్యవతిగారిని చూయించి "ఇదుగో ఈమె గొప్ప కథకురాలు" అని చెప్పటం ఎంత అసహజం! సత్యవతిగారి ముద్ర ఒకటి వుంది. తాత్విక భావజాలాన్ని సబ్‌మెర్జ్ చేసి – కాదు – అంతర్లీనం చేసి అద్భుతమయిన కథలు వ్రాయవచ్చు, రాసి చూపించారు. అద్భుతమయిన నెరేటివ్ స్టయిల్ ఉంది. అది ఆమె స్వంతం. కథ ఎత్తుకున్న దగ్గరనుంచి అన్‌ఫోల్డ్ చేసే దాకా ఒక పద్ధతిలో పాఠకుణ్ణి – కథ వెంట డ్రైవ్ చేసే విధానం అపూర్వమైనది.

దరిదాపు నాలుగు దశాబ్దాల సృజన తర్వాత – కీట్స్ అన్నట్టు Mellowed Fruitfulness అంతటా పరిమళిస్తున్న ఆమె కథలు చదవటం ఒక అనుభవం. పట్టరాని ఆనందం. కృష్ణా, గుంటూరు జిల్లాల యాసని, నుడికారాన్ని, వ్యక్తీకరణని, బ్రహ్మాండంగా పట్టుకున్నారు. ఆమె కథా పరిభాష ఆమెకొక బలం.

నన్నీ నాలుగు మాటలు రాయమనటం నన్ను గౌరవించటానికి తప్ప, మరొకటి కాదు. ఈ కథలు ఆంగ్లంలోకి అనువదిస్తే, లాటిన్ అమెరికన్ పాఠకులు ఎలా స్పందిస్తారు? ఆనందిస్తారు! మార్కెజ్ నీ, లోసా నీ మనం ఆనందించడం లేదూ అలాగే! అనుభవం నిర్దిష్టమయినదైనా, అది మానవానుభవం. జీవనానుభవం. అయినప్పుడు అది విశ్వజనీనతని

పొందుతుంది. స్థలకాలాలను అధిగమించి బతికే శక్తి దానికొస్తుంది. సత్యవతిగారి కథలకు ఆ శక్తి వుందని ప్రగాఢంగా నమ్ముతున్నాను.

ఒక గొప్ప నవల ఈమె నుంచి రావలసి వుంది. 'పెళ్ళి ప్రయాణం' కథా వస్తువునే ఒక అపూర్వమయిన నవలగా మార్చవచ్చు. అంతరించిపోతున్న ఒక స్థలాన్ని, ఒక కాలాన్ని, ఒక సంస్కృతిని, జీవన విధానాన్ని రికార్డ్ చేయవల్సిన బాధ్యత సత్యవతిగారి లాంటి వాళ్ళ మీద ఉందని నమ్ముతున్నాను. నా కనుమానం రాయటం కంటే చదివి ఎక్కువ ఆనందిస్తున్నారేమో అని! చదువు యాక్టివేట్ చెయ్యాలే తప్ప పాసివ్ రీడర్ని, ఆనంద తృప్తిలో మునిగే రీడర్ని తయారు చేయకూడదు. ముఖ్యంగా సృజనకారులకు చదువు ఒక ఉద్బోధ, ఒక క్యాటలిస్ట్. సత్యవతిగారికి అన్నీ తెలుసు. నన్నిలా గౌరవించినందుకు సత్యవతి గారికి ధన్యవాదాలు.

**– కె. శివారెడ్డి**

23.12.2011

# భాగం

పనులన్నీ యాంత్రికంగా, యథావిధిగా, సమయానికి తగ్గట్టుగా, కంప్యూటర్‌లో ప్రోగ్రామ్ చేసి పెట్టినట్టుగా జరిగిపోతున్నాయి చాలా కాలంగా. అంచేత ఆలోచించటానికీ, సృజించటానికీ ఏమీ వుండదు శారదకి. ఉదయం ఆరుగంటలకి లేచిన దగ్గర్నుంచీ వరసగా మీటలు నొక్కుకోవటమే.

ఆ ఉదయపు ఆఖరిమీట భర్తనీ, కూతుర్నీ వారి వారి పని ప్రదేశాలకి పంపి తలుపు వేసుకోవడం. మళ్ళీ భర్త భోజనానికి రావటం రెండు గంటలకి. అప్పటిదాకా పనేం వుండదు. కిటికీ ప్రక్క ఊగే కుర్చీ –

అట్లాగే ఆ కుర్చీలో కూర్చుని కిటికీలో నుంచి బయటకి చూసిన శారదని ఆశ్చర్యంలో ముంచివేస్తూ, గేటు తీసుకుని లోపలికి వస్తున్నాడు అన్నయ్య. శారద కళ్లజోడు తీసి తుడిచిపెట్టుకుని చూసింది. సందేహం లేదు అన్నయ్యే. అప్పుడట్లా జరిగిన తరువాత అన్నయ్య రావడం ఆశ్చర్యమే. కానీ ఆనందం కూడా కదా! చెమరుస్తున్న కళ్ళని పమిటె కొంగుతో తుడుచుకుని తలుపు తీసి, ఎదురువెళ్ళి అతని చేతిలో సంచి అందుకుంది. మంచి నీళ్ళిచ్చి కుశల ప్రశ్నలు వేసింది. తాజాగా డికాక్షన్ తీసి క్రొత్త పాల ప్యాకెట్ కాచి, వేడి డికాక్షన్లో పొంగే పాలు వేసి కాఫీని వెచ్చబెట్టకుండా యిచ్చింది. అట్లా త్రాగడం ముందు నాన్నకీ, తరువాత అన్నయ్యకీ, ఆ తరువాత తనకీ అలవాటు. పక్కింటి నౌకర్ని బ్రతిమిలాడి రెండు బజార్ల అవతల వున్న స్టార్ హోటల్ నుంచి బిరియానీ తెప్పించింది. గులాబ్‌జాం చేసింది. అన్నీ అడిగింది. అన్నయ్య కూడా అన్నీ అలాగే అడిగాడు.

కానీ, 'నువ్వొచ్చిన పనేమిటన్నయ్యా? నిజంగా నన్ను చూడ్డానికొచ్చావా?' అని ఎంత ప్రయత్నించినా అడగలేకపోయింది.

"నువ్వు చిక్కపోయావమ్మా" అన్నాడు. వదిన 'ఎక్కువ నువ్వులు వేసి నేతితో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=832**

* * *